
రాజన్నా.. నీ మేలు మరువలేం

- వేలాది మందికి నెరవేరిన సొంతింటి కల
- భీమవరంలో 82 ఎకరాల భూమి సేకరణ
- నేడు దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతి




భీమవరం తాడేరు రోడ్డులో రాజశేఖరరెడ్డి హయాంలో కట్టించిన ఇళ్లు

భీమవరం(ప్రకాశం చౌక్): మహానేత రాజశేఖరరెడ్డి పాలన పేదలకు స్వర్ణయుగం. ఆయన హయాంలో పేదలకు సొంతింటికల నేరవేరింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేదింటి బిడ్డలు పెద్ద చదువులు చదివి నేడు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. పేదల ఆరోగ్యం కోసం అప్పటివరకు ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం చేసి ఆర్థిక ఇబ్బంది ఉంటుందని తెలిసి కూడా ముందుడుగు వేసి తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం వేలాది మంది పేదల ప్రాణాలను నిలిపింది. ఆరోగ్యశ్రీ నేటికీ పేదల ప్రాణాలను కాపాడుతునే ఉంది. అంతటి గొప్ప పాలన అందించిన మహానేత వైఎస్ ప్రజలకు దూరమై 14 ఏళ్లు పూర్తయింది. నేటికీ ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడే. శనివారం వైఎస్ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన మేలును గుర్తుచేసుకుందాం.

82 ఎకరాల భూ సేకరణ

రాజశేఖరరెడ్డి మొదటి సారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గునుపూడి ప్రాంతంలో 82 ఎకరాలు భూమి సేకరించారు. దీనికి వైఎస్ ప్రభుత్వం రూ.19.50 కోట్లు ఖర్చు చేసింది. ఆ భూమిలో నేడు టిడ్కో ఇళ్లు నిర్మించారు. భీమవరం పట్టణంలో తాడేరు రోడ్డులో వైఎస్సార్ ఏడు వేల మందికి ఇళ్లు మంజూరు చేశారు. దివంగత నేత వైఎస్ సహకారంతో పేదలకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సొంతిళ్లు కట్టించారు. వారి సొంతింటి కల నెరవేర్చారు. ఆ ప్రాంతం నేడు వైఎస్సార్ కాలనీగా నిలిచింది.

ఆరోగ్యశ్రీ బతికించింది



2008 ఏడాదిలో నాకు తీవ్ర అనారోగ్యం చేసింది. కడుపులో పెద్ద కణితి ఉంది. ఆపరేషన్ చేయాలని, అందుకు చాలా ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. ఆ సమయంలో మహానుభావుడు రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ నన్ను బతికించింది. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మోషేన్‌రాజు దగ్గరుండి ఆరోగ్యశ్రీలో నాకు ఆపరేషన్ చేయించారు. కడుపులోని 28 కిలోల కణితిని వైద్యులు తొలగించారు. దాంతో నేను బతికాను. ఆరోగ్యశ్రీ లేకపోతే నేను ఉండేదాన్ని కాదు. మహానుభావుడు రాజశేఖరరెడ్డిని మా నాన్నలాగ కొలుచుకుంటాను.

– ఉరదాల సన్యాసమ్మ, భీమవరం

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో భవిష్యత్



మహానేత రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్లే నేను ఇంజినీరింగ్ చదువుతున్నాను. ఆ రోజుల్లో ఇంజినీరింగ్ అంటే చాలా ఖర్చుతో కూడుకున్న కోర్సు. ఆ సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులోకి రావడంతో నాకు ఇంజినీరింగ్ సీటు దొరికింది. చదువు పూర్తి చేశాక రైల్వే లోకో పైలెట్ ఉద్యోగం సాధించాను. నేడు సీనియర్ అసిస్టెంట్ లోకో పైలెట్‌గా పనిచేస్తున్నాను. ఇటీవల వచ్చిన వందే భారత్ ట్రైన్‌ను కూడా నడిపే స్థాయికి వచ్చానంటే నాడు చదువుకు సహకరించిన దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంటే కారణం.

– కదలి బాలకృష్ణ, పడమటి పాలెం, వీరవాసరం మండలం


వందే భారత్ ట్రైన్‌ను నడుపుతున్న కదలి బాలకృష్ణ

చెరువులో పడి వ్యక్తి మృతి


కటికిరెడ్డి సత్యనారాయణ (ఫైల్)

మొగల్తూరు : మొగల్తూరు పంచాయతీ పడమటిపాలెంకు చెందిన కటికిరెడ్డి సత్యనారాయణ (50) ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందాడు. ఎస్సై ఎం వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం పడమటిపాలెంకు చెందిన సత్యనారాయణకు చెందిన పశువులు గురువారం సాయంత్రం స్థానిక చెరువులోకి దిగాయి. వాటిని తోలేందుకు చెరువులోకి దిగిన సత్యనారాయణ నీటిలో పడి మునిగిపోయాడు. పశువులు ఇంటికి వచ్చినా యజమాని ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకి తెలియలేదు. శుక్రవారం ఉదయం చెరువులో మృత దేహం తేలడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సత్యనారాయణకు భార్య శాంతకుమారి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడున్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వీరబాబు తెలిపారు.

షేక్ చాంద్ బీబీకి సత్కారం


చాంద్ బీబీని సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ముస్లిం మహిళలకు సామాజిక సేవలు అందించడంలో షేక్ చాంద్‌బీబీ అందిస్తున్న సేవలు అభినందనీయమని సున్ని జామియా మసీద్ ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ అన్నారు. నూర్ బాషా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా 7వ సారి నియమితులైన షేక్ చాంద్ బీబీని శుక్రవారం ఆయేషా ముస్లీం మహిళల మసీదులో ఘనంగా సత్కరించారు. షేక్ చాంద్ బీబీ- షేక్ బాబాజీ దంపతులను షేక్ రసూల్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు షేక్ మహబూబ్ జానీ గజమాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. అలాగే వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి మద్దా చంద్రకళ, వైసీపీ మహిళా నేతలు కుడుపూడి నాగలక్ష్మి, కాసా విజయ దుర్గా భవాని, కదలి రామలక్ష్మి, మాముడూరి నాగమణి, పెచ్చెట్టి లక్ష్మీ విమల, కుసుమే ఝాన్సీ హేమలత, పైలా వరలక్ష్మి, ఈద కామేశ్వరి, ముస్లీం మహిళలు జబీనా బేగం, నూర్జాహాన్, వహీదా బేగం, తహీరా బేగం, బీబ్జాన్ తదితరులు చాంద్‌బీబీ దంపతులను పూల మాలలతో సత్కరించి అభినందించారు.

క్లుప్తంగా

ఆలయాల్లో శ్రావణ శోభ


పెనుగొండలో వాసవీ మాతకు సారె సమర్పించేందుకు వచ్చిన మహిళలు

పెనుగొండ: ఆచంట నియోజక వర్గంలో శ్రావణ శుక్రవార శోభ విరాజిల్లింది. పవిత్రమైన శుక్రవారం ఉదయం నుంచి మహిళలు అమ్మవార్లకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెనుగొండ శ్రీనగరేశ్వర మహిషాసుర మర్ధనీ వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవీ మాతకు, మహిషాసుర మర్ధనీ అమ్మవార్లకు పెనుగొండ చెరుకువాడ గీతా సమాజం, భక్తులు శ్రావణ మాసపు సారెను సమర్పించారు. కొన్ని మహిళా సంఘాల మహిళలు ఏకరూప దుస్తులు ధరించి పూజలు నిర్వహించారు. ఏకాంబేశ్వర కంచి కామాక్షీ ఆలయంలో తెల్లవారు జాము నుంచి పూజలు నిర్వహించి కామాక్షీ మాతను గాజులతో అలంకరించారు. వడలిలోని అగస్త్యేశ్వర స్వామి, సిద్ధాంతంలోని కేదారేశ్వర స్వామి, ఆచంటలోని ఆచంటీశ్వరుని స్వామి ఆలయంలోనూ అమ్మవార్లకు పూజలు అభిషేకాలు నిర్వహించారు.

పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నీలం రవి

పాలకొల్లు సెంట్రల్: ప్రాణాలను పణంగా పెట్టి జీవనోపాధి పొందే వృత్తుల్లో పెయింటింగ్ వర్క్ కూడా ఒకటని నూతన పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నీలం రవి అన్నారు. శుక్రవారం స్థానిక పెయింటర్స్ అసోసియేషన్ భవనంలో ది పాలకొల్లు ఆర్టిస్ట్స్ అండ్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వల్లూరి రామబ్రహ్మం, సెక్రటరీ సమతం చంద్రరావు, ట్రెజరర్ బొప్పే సాంబమూర్తి, లీగల్ అడ్వయిజర్ బొంతు వెంకట తిరుమలరావులతో పాటు 55 మంది కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

నేడు పాలకొల్లులో సేవా కార్యక్రమాలు

పాలకొల్లు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని యాళ్లవానిగరువులో గల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తెలిపారు. అనంతరం పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 24, 25వార్డులో పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రాహుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కౌలు రైతులకు రూ.8.76 కోట్ల లబ్ధి

- 'వైఎస్సార్ భరోసా – పీఎం కిసాన్'లో 11,676 మందికి మేలు
- 48 మందికి రూ.7.67 లక్షలు ఇన్‌పుట్ సబ్సిడీ


రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి

ఏలూరు(మెట్రో): జిల్లాలో రైతు భరోసా – పీఎం కిసాన్ పథకం కింద ప్రస్తుత ఏడాదిలో మొదటి విడతలో 11,676 మంది కౌలు రైతుల ఖాతాలకు రూ.8.76 కోట్లు జమ చేశారని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరుసగా ఐదో ఏడాది తొలి విడత రూ.7500 చొప్పున 1.46 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతులు, దేవదాయ భూములు సాగుదారులకు రూ.109.74కోట్లు, వర్షాలకు నష్టపోయిన 11,373 మంది రైతులకు రూ.11.01 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి లావణ్యవేణి, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, ఉద్యాన శాఖ డీడీ ఎస్.రామ్మోహన్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో ఐదో ఏడాది వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ పథకం కింద 2023–24 ఆర్థిక సంవత్సరంలో మొదటి దఫా రూ.7,500 చొప్పున 11,621 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కౌలు రైతుల ఖాతాలకు రూ.8.72 కోట్లు, ఎండోమెంట్ రైతులు 55 మందికి రూ.4 లక్షలు వారి ఖాతాలకు జమచేసినట్టు చెప్పారు. అదే విధంగా గత మే, జూన్ మాసాల్లో అధిక వర్షాలకు పంట దెబ్బతిన్న 48 మంది రైతులకు వారి ఖాతాలకు రూ.7,66,550 జమ చేశారని తెలిపారు. నియోజకవర్గాల వారీగా చింతలపూడిలో 2851 మంది కౌలు (సీసీఆర్‌సీ) రైతులకు రూ.2.14 కోట్లు, దెందులూరులో 2964 మంది రైతులకు రూ.2.22 కోట్లు, ఇద్దరు ఎండోమెంట్ రైతులకు రూ.15 వేలు, ఏలూరులో 476 మంది కౌలు రైతులకు రూ.35.70 లక్షలు, గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమలలో 427 మంది కౌలు రైతులకు రూ.32.02 లక్షలు, కైకలూరులో 482 మంది కౌలు రైతులకు రూ.36.15 కోట్లు, ఎండోమెంట్ రైతులు 44 మందికి రూ.3.30 లక్షలు, నూజివీడులో 1024 మంది కౌలు రైతులకు రూ.76.80 లక్షలు, ఎండోమెంట్ రైతులు ఐదుగురికి రూ.37,500, పోలవరంలో 1691 మంది కౌలు రైతులకు రూ.1.27 కోట్లు, ఎండోమెంట్ రైతులు ఇద్దరికి రూ.15 వేలు, ఉంగుటూరులో 1969 మంది కౌలు రైతులకు రూ.1.48 కోట్లు, ఎండోమెంట్ రైతులు ముగ్గురికి రూ.25,500 జమ చేశారని వివరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 చొప్పున ఐదేళ్లకు రూ.67,500 రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు నాలుగు సంవత్సరాలుగా ఏడాదికి రూ.13,500 చొప్పున రూ.61,500 రైతుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు.

అవకతవకలకు చెక్



సీఎం జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ రైతు భరోసా రైతులకు ఎంతో మేలు చేకూరింది. ఏ సీజన్ లో పంట నష్టపోతే అదే సీజన్‌లో నష్టపరిహారం అందిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా, నిజాయితీగా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు భరోసాగా కల్పిస్తున్నారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలను అరికట్టారు. ఆర్బీకేల్లో పని చేసే యువత కూడా అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు. వ్యవసాయం పెట్టుబడులకు రైతు భరోసా సొమ్ము ఉపయోగపడుతుంది.

– జి.సాంబశివరావు, రైతు, పాలగూడెం, ఏలూరు మండలం

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



రెండెకరాల భూమి తీసుకొని కౌలు చేస్తున్నాను. వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ పథకంలో అందుతున్న ఆర్థిక సాయం సాగు పెట్టుబడికి ఉపయోగపడుతుంది. తమలాంటి కౌలు రైతులను ఆదుకొంటున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– పి.సునీత, కౌలు రైతు, మల్కాపురం, ఏలూరు మండలం

కళాశాలకు కుర్చీల అందజేత

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణ రావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత కుర్చీలు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు మంతెన నరసింహరావు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల విలువైన వ్రాత కుర్చీలు అందజేయడం విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. అలాగే తాను కూడా మరో రూ. 25 వేలు, తన మిత్రుడు బుద్ధరాజు సూర్యనారాయణరాజు రూ. 25 వేలు కళాశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, వసుధ ఫౌండేషన్ పట్టణ కన్వీనర్ బుద్ధరాజు తదితరులు పాల్గొన్నారు.

భవానీప్రసాద్‌కు జీనియస్ టీచర్ అవార్డు


భవానీ ప్రసాద్

పాలకొల్లు సెంట్రల్: జీవీఎ స్వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్‌కు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు చెందిన స్వదేశ్ సంస్థాన్ భారత్ సంస్థ జీనియస్ టీచర్ అవార్డు ఇచ్చింది. ఈ అవార్డును గురుపూజోత్సవం రోజున అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్ల పంపిణీ దేశానికే ఆదర్శం


పాలకొల్లులో కొత్త పింఛన్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవ్వా, తాతలకు తలుపు తట్టి పింఛన్లు పంపిణీ చేసే విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలో 28, 29, 31వార్డులో శుక్రవారం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఏడాదిలో రెండు విడతలుగా అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేసే విధంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్ అందజేసి వృద్ధుల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు శీలం సూరిబాబు, ధనాల శ్రీనివాస్, యడ్ల సత్యనారాయణ, కర్రా జయసరిత, గుత్తుల శ్రీనివాస్, బొమ్ము సాంబశివుడు, శీలం ప్రసన్న, ఇజ్జాడ చినబాబు, ఉప్పె పండు బాబు, చెన్ను విజయ్, కెల్లా పెద్దిరాజు, కెల్లా దుర్గారావు, కేశవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

యలమంచిలి: లంచాలు, సిఫారసులకు తావులేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. యలమంచిలి, ఏనుగువానిలంక గ్రామాలలో నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం ఆయన ఎంపీపీ రావూరి వెంకటరమణతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, ఎంపీపీ రావూరి వెంకటరమణబుజ్జి, ఎంపీటీసీ వినుకొండ ధనలక్ష్మీరవికుమార్, సొసైటీ అధ్యక్షులు చివటపు నాగేశ్వరరావు, రావూరి రామకృష్ణ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లుల బుజ్జి, ఉల్లంపర్తి జాన్, నాయకులు మేళం రామాంజనేయులు, ఇలపకుర్తి నరసింహారావు, బొక్కా సురేష్, దొంగ విజయ్‌కుమార్, కాసా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మార్టేరులో

పెనుమంట్ర: మార్టురు గ్రామపంచాయితీ పరిధిలో కొత్తగా మంజూరైన వివిధ రకాల పింఛన్లను లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ మట్టాకుమారి రాము చేతులు మీదుగా పంపిణీ చేశారు. మార్టేరులోని రెండు సచివాలయాల పరిధిలోని 28 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు అయ్యాయి. అందులో 10 వికలాంగులు, 9 వృద్ధాప్య, 8 వితంతు, ఒకటి ఒంటరి మహిళకు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మరో 32 మందికి కొత్తగా మంజూరుకానున్నట్లు ఆమె చెప్పారు.

ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలి

నరసాపురం రూరల్: అసంఘటిత కార్మికులకు ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని, న్యాయపరమైన సహాయం అవసరమైనవారు మండల న్యాయ సేవా సంస్థను సంప్రదిస్తే ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యానాయుడు అన్నారు. శుక్రవారం నరసాపురం క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన అసంఘటిత కార్మికుల హక్కులపై అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, నక్కా ఆనందబాబు, ధనాల చాముండేశ్వరి, ఇంజేటి జాన్‌కెనడీ, నారిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

త్వరలోనే దేవ రహదారికి మోక్షం


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న దేవ గ్రామస్తులు

పెనుగొండ: ఎన్నో ఏళ్లుగా దేవ పరిసర ప్రాంతాల ప్రజలు పడుతున్న కష్టాలు త్వరలోనే పరిష్కారం అవుతాయని, పెనుగొండ దేవ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. పెనుగొండ దేవ రహదారికి రూ.18 కోట్లు మంజూరు చేసి, విస్తరణ పనులు వేగంగా చేయిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు శుక్రవారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో దేవ గ్రామస్థులు కలసి కృతజ్ఞతలు తెలిపారు. పెనుగొండ దేవ విస్తరణతో పాటు, ఆచంట సిద్ధాంతం రహదారి మరమ్మతులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో దేవ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ సాక సుబ్రహ్మణ్యం, సొసైటీ అధ్యక్షుడు గుడాల రామకృష్ణ, నేలపూడి చిన బాబు, కట్టారాజు యల్లమెల్లి ప్రసాద్, గొడవర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐక్యతతో విజయం సాధించాలి

రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు అందరూ ఐక్యతతో ముందుకు సాగి విజయం సాధించడానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు అన్నారు. జిల్లా అధ్యక్షుడుగా మరోసారి పగ్గాలు చేపట్టిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును శుక్రవారం పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఏఎంసీ డైరెక్టరు మొల్లేటి రామకృష్ణ, పెచ్చెట్టి శ్రీనివాస్, చింతపర్తి మల్లేశ్వరావు, వల్లూరు నాయకులు నారిన వీరవెంకట సత్యనారాయణ, వల్లూరు సొసైటీ చైర్మన్ పెచ్చెట్టి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టరు ఏనుగపల్లి వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు


పోషకాహార మాసోత్సవాల సభలో మాట్లాడుతున్న సీడీపీఓ సీహెచ్ ఇందిర

యలమంచిలి: ఆరోగ్యవంతుల వల్లే సమాజాభివృద్ధి చెందుతుందని పాల కొ ల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సీహెచ్ ఇందిర అన్నారు. పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా శుక్రవారం కాజ తూర్పు గ్రామంలోని పింగళి వెంకయ్య ఓరియంటల్ హైస్కూల్లో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా పాల్గొన్నారు.

నత్తారామేశ్వరంలో..

పెనుమంట్ర: రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహార పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పెనుమంట్ర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి అంగిరి కృష్ణకుమారి అన్నారు. పోషకాహార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నత్తారామేశ్వరంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం టి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా శుక్రవారం ఉదయం వెలగలవారిపాలెం దళితవాడ-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె ప్రభుత్వ పాఠశాలను, అంగన్‌వాడీ సెంటర్‌ను ఒకే గదిలో నిర్వహించ వద్దని వెంటనే అంగన్‌వాడీ సెంటర్‌ను వేరొక అద్దె భవనంలోకి మార్చాలని ఆదేశించారు.

అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ


నాడు–నేడు అభివృద్ధి పనులను తనిఖీ చేస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మండలంలోని చిట్టవరం గ్రామంలో జరుగుతున్న హైస్కూల్ నాడు–నేడు పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ప్రసాదరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ1.17కోట్లతో చేపడుతున్న హైస్కూల్ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, తాడి లక్ష్మణరావు, కొళ్ల శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



పండుగలా పింఛన్ల పంపిణీ

నరసాపురం రూరల్: కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీని నరసాపురం పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం వేకువ జామునుండే అట్టహాసంగా మొదలు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కూడా కొత్తగా మంజూరైన పింఛన్లను పాతవారితో కలిపి ఆయా ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, వలంటీర్లతో కలసి అందించారు. పట్టణంలోని 13, 14, 31 వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎదుట పలువురు లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతీ నెలా 5వ తేదీలోపు గానే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల సొమ్మును వలంటీర్లు అందజేస్తున్నారన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 675 పింఛన్లు కొత్తగా మంజూరయ్యాయన్నారు. ప్రతీఏటా పింఛన్ లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. పాదయాత్రలో చెప్పినమాట, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటూ పింఛన్ మొత్తాన్ని పెంచుకుంటూ వెళుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, తోట తాతాజీ, మోకా రాజు, బళ్ల తాతాజీ, చాగంటి సత్యనారాయణ, రెడ్డప్ప ధవేజీ, కడలి పెద్దిరాజు, గోరు సత్తిబాబు, మండెల కొండల రాయుడు, భాషాఖాన్, చిట్టూరి కృష్ణ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లను అందిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరులో..

మొగల్తూరు: మండలంలో 80 శాతం పించన్‌ల పంపిణీ పూర్తియినట్లు ఎంపీడీవో బాబ్జిరాజు తెలిపారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి 10,355 పెన్సన్‌లతో పాటు కొత్తగా ఈ నెల 229 పింఛన్‌లు మంజూరయ్యాయన్నారు. శుక్రవారం ఉదయం నుంచి వాలంటీర్లుతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారని, 10,584 పింఛన్లకు గాను 8558 మందికి పింఛన్లు అందించినట్లు ఆయన తెలిపారు,































